స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్

- ఘనంగా రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ జయంతి వేడుకలు
- విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ నేతలు


పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో చీరలు పంపిణీ చేస్తున్న డాక్టర్ సుధీర్ భార్గవ్‌రెడ్డి

సత్తెనపల్లి: అంబేడ్కర్ మార్గం అనుసరణీయమని వైఎస్సార్ సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ్ రెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పెండెం బాబురావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు అనంతరం పేద మహిళలకు చీరల పంపిణీ, 8వ వార్డు క్రిస్టియన్‌పేటలో అంబేడ్కర్ ప్రజా సంఘం అధ్యక్షుడు దావులూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విగ్రహానికి నివాళులు, చీరలు పంపిణీ చేశారు. సత్తెనపల్లి మండలం పెదమక్కెనలో మట్టుపల్లి చిన్నబాబు ఆధ్వర్యంలో, గర్నెపూడిలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు కాశిమాల ఓబయ్య ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు, పేద మహిళలకు చీరల పంపిణీ, కంకణాలపల్లిలో కాంద్రు నాగభూషణం ఆధ్వర్యంలో, రెంటపాళ్లలో ఏకుల ముత్తయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధీర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత దేశానికి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచ మేధావి అని కొనియాడారు. నేటి తరానికి అంబేడ్కర్ స్ఫూర్తి ప్రదాత అన్నారు. అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడిచి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చలంచర్ల సాంబశివరావు, చిలుకా జైపాల్, రమావత్ కోటేశ్వరరావునాయక్, షేక్ మౌలాలి, రాయపాటి పురుషోత్తమరావు, గుజ్జర్లపూడి సతీష్, పెద్దింటి నాగేశ్వర రావు, అచ్యుత శివప్రసాద్, నంది గామ యల్లమంద, కాటుమాల డేవిడ్, గుజ్జర్లపూడి కృపావరం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

- పట్టణంలోని తాలూకా సెంటర్, వెంకటపతి నగర్‌లోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో అంబేడ్కర్ జయంతి వేడుకలకు స్థానిక శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. అంటరానితనం, వివక్షలపై అలుపెరగని పోరాటం చేసి అస్తిత్వ ఉద్యమాలకు దశ దిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత అంబేడ్కర్ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాలూకా సెంటర్‌లో అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.
- పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చుక్కా చంద్రపాల్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజుపాల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. -సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏకుల పెద్ద ముత్తయ్య అంబేడ్కర్ సేవలను కొనియాడారు.

పెదకూరపాడులో...

అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెదకూరపాడు శాసన సభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి దళిత నాయకులతో కలసి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచన, సిద్ధాంతాలు దేశానికి మార్గదర్శకంగా నిలిచాయని తెలిపారు.

- పెదకూరపాడులోని టీడీపీ నేత ఆర్తిమళ్ల రమేష్ గృహంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.
- అంబేడ్కర్ సెంటర్‌లో విగ్రహానికి దళిత నేత, రిటైర్డ్ పోలీసు అధికారి పమిడిపల్లి నవమోహన్‌రావు (బోస్) ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.
- మండలంలోని లగడపాడు, పాటిబండ్ల, 75త్యాళ్లూరు, కాశిపాడు, కంభంపాడు, పొడపాడు, కన్నెగండ్ల గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పమిడిపల్లి ప్రసాదరావు, గోగులపాటి నాగేశ్వరరావు, షేక్ ముంతాజ్,వడ్లమూడి అప్పారావు, బెల్లంకొండ రామగోపాలరావు, షేక్ మస్తాన్ షరీఫ్, గుడిపూడి బాబూరావు, గోగులపాటి కామేశ్వరరావు, దగ్గుపాటి నాగరాజు, కంచర్ల సుధకర్, గుంటుపల్లి కోటేశ్వరరావు, కంచర్ల మార్కు, దాసు, కన్నయ్య, మద్దినేని సత్యనారాయణ, రఘు పాల్గొన్నారు.

క్రోసూరులో..

వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలకా దాసయ్య ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద, జగ్జీవన్‌రామ్ విగ్రహాల సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు షేక్ గఫూర్, ఎంపీపీ పెరుమాళ్లపల్లి కోటయ్య, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వెలది అప్పారావు, అనుముల కోటిరెడ్డి, మేదర రోశయ్య, దుగ్గి ఏడుకొండలు,తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, లేళ్ల చిరంజీవి, రహిమాన్, గోకన వెంకట్రావు, రామకృష్ణ, పండిటి దేవయ్య పాల్గొన్నారు.

- బీఎస్పీ పెదకూరపాడు నియోజకవర్గ అధ్యక్షుడు గనుపల్లిరాజశేఖర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.
- ఎంపీడీవో కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జి.శ్రీనివాస్, ఉపాధి హామీ ఏపీవో వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.
- క్రోసూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తరణాధికారి శిఖాశ్యాంసన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ రాణి, పార్మాసిస్టు ఫాతిమా, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్, హెల్త్ అసిస్టెంట్ ప్రేమరాజు, షైనా పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, అంబేడ్కర్ చారిటబుల్ ట్రస్ట్, లీఫ్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి సోమవారం పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రయ్య మాట్లాడుతూ దళితలు అనుభవిస్తున్న రిజర్వేషన్ ఫలాలు అంబేడ్కర్ వల్లే సిద్ధించాయని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నెల్లూరి చంద్రబాబు, షేక్ కమల్ సైదా, షేక్ జాని, షేక్ బీరువాల జాని, ఎక్కిరాల మురళి, సందెపోగు పున్నారావు, ఇస్సాకు, చొప్పరపు రామయ్య, ఆలా శ్రీనివాసరావు, బాలస్వామి, కొండలు, లీఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ కో ఆర్డినేటర్ శిఖా నరసింహారావు పాల్గొన్నారు.

కోనూరులో.....

మండలంలోని కోనూరులో అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముందుగా నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన అన్నదానంలో 1500మందికి పైగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు యండ్రపల్లి నటరాజు, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ పాగెళ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెదపాలెంలో....

మండలంలోని పెదపాలెం ఎంపీపీ పాఠశాలలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌యం గంగాధరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో....

స్థానిక మండల పరిషత్, పంచాయతీ కార్యాలయాలలో జరిగిన జయంతి వేడుకలలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రాజుపాలెంలో..

మండలంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కార్యాలయంలోని విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ మర్రి సుబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు బత్తుల సాంబశివరావు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ బూదాటి సీతారాములు, సర్పంచ్ పాశం నరసింహారెడ్డి, పొత్తూరి రామకృష్ణ, జంగం నరసింహారావు, చెవుల స్వామి, తేలుకుట్ల చంద్రమౌళి, సర్పంచ్ బుల్లిబాబు, చెవుల చంద్రశేఖర్, వేమర్తి సురేష్, వెంకట్రావు పాల్గొన్నారు.

అమరావతిలో..

స్థానిక బస్టాండ్, మ్యూజియం సెంటరులోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ పంచాయతీరాజ్ వింగ్ జిల్లా అధ్యక్షుడు ఆలా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నాయుడు రాంబాబు, షేక్ హఫ్సీ, చిలకా సాంబయ్య, అలపాటి వీరయ్య, పలుకూరి రోసిబాబు, షేక్ అల్లాబక్షు, శివరామకృష్ణ, వెంపా వాసు, పాపారావు, శంకర్, కె. సుధాకర్, దారా ప్రసాద్, శ్యామ్, శ్రీనివాసరెడ్డి, సైదారెడ్డి, శేషారావు, నాగులు పాల్గొన్నారు.

మ్యూజియం సెంటర్‌లో..

రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మంగిశెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మ్యూజియం సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు షేక్ ఆదాం, పుట్టి కోటయ్య, షరీఫ్ పాల్గొన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో...

అంబేడ్కర్ జయంతి సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బి. సూరిబాబు, రాజ్‌కుమార్, ఏషియా, పాములు, బాబు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో...

స్థానిక పట్నం మాలపల్లి అంబేడ్కర్ విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో అమరావతి మెయిన్ బజారులో భారీ ర్యాలీ నిర్వహించారు. మ్యూజియం సెంటర్, బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సమితి సభ్యులు పాల్గొన్నారు.

లేమల్లెలో..

లేమల్లె పరిధిలోని 14వ మైల్ సెంటర్‌లో జిల్లా బీసీ సంక్షేమ సంఘ కార్యదర్శి బంధంరావూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అండేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. మండలంలోని మల్లాది, జూపూడి, దిడుగు, వైకుంఠపురం, ఉంగుటూరు, మండెపూడి, మునగోడు, ఎండ్రాయి తదితర గ్రామాల్లో విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ముప్పాళ్లలో..

మండలంలోని అన్ని గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తహసీల్దారు కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో తహసీల్దారు భవానీశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పెదకూరపాడులో..

మండలంలోని 75 తాళ్లూరులో అంబేడ్కర్ జయంతి వేడుకలు సోమవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి అంబేడ్కర్ యువత ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో దొడ్డ రాజు, గోగులపాటి బాలచంద్రుడు, యువరాజు, బెజ్జం నాగేశ్వరరావు, మైనపల్లి శ్రీనివాసరావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.


పెదపాలెంలో ఎంపీపీ పాఠశాలలో వేడుకలు


రాజుపాలెంలో నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


అమరావతి మ్యూజియం వద్ద నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు


బస్టాండ్ సెంటరులోని విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు


75 తాళ్లూరులో కేక్ కట్ చేస్తున్న అంబేడ్కర్ యువత

విప్లవాత్మక మార్పులు తెచ్చిన అంబేడ్కర్


మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి: భారతదేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన అత్యంత గొప్ప నాయకుడు అంబేడ్కర్ అని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జక్కుల లక్ష్మీనారాయణ కొనియాడారు. అంబేడ్కర్ జయంతి వేడుకలు పట్టణంలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి కేబీఆర్‌జే ప్రసాద్ మాట్లాడుతూ పురుషులతో పాటు స్త్రీలకు సమాన వేతనాల కోసం పాటుపడిన నాయకుడు అంబేడ్కర్ అని కొనియాడారు. రిటైర్డ్ ఎంఈఓ గద్దె మురహరిరావు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా, న్యాయకోవిదుడుగా , చరిత్రకారుడిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, ఉన్నత విద్యావంతుడిగా అంబేడ్కర్ సేవలను కొనియాడారు. సీస పద్యం ద్వారా కొండవీటి అంతయ్య నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘ బాధ్యులు క్రీస్తుదాసు, చంద్రయ్య, సుబ్బారావు, హనుమంతరావు, నరసింహారావు, కమలాకర రావు, రమేష్‌బాబు పాల్గొన్నారు.

అంబేడ్కర్ బాటలో నడవాలి


బెల్లంకొండలో నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

బెల్లంకొండ: అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నపరెడ్డి నర్సిరెడ్డి తెలిపారు. సోమవారం బెల్లంకొండలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు హాజరయ్యారు. అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ కావూరి షేక్ దరియా, మైనార్టీ నాయకులు పాకాలపాటి షేక్ మౌలాలి, గడ్డిపర్తి చినబాబు, కందిపాడు సర్పంచ్ కంభంపాటి పాప, కారుమూరి భద్రయ్య, గమిడి కోటినాగయ్య, రహమాన్, బద్దూరి శ్రీనివాసరెడ్డి, గాదె నర్సిరెడ్డి, మర్రి చంద్రారెడ్డి, నాగయ్య, ప్రత్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

- బెల్లంకొండలోని మండల విద్యా వనరుల కేంద్రంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎంఈవో బాల సుందరరావు అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బలరామ్ నాయక్, జయరామిరెడ్డి, జేసీహెచ్ నాగేశ్వరరావు, సీఆర్పీ నరసింహారావు పాల్గొన్నారు.

నకరికల్లులో అంబేడ్కర్‌కు ఘనంగా నివాళి


అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న న్యాయవాది జి.కన్నారావు, సర్పంచ్ లింగయ్య

నకరికల్లు: మండలంలోని కండ్లకుంటలో సేవ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, న్యాయవాది జి.కన్నారావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లింగయ్య, ఆనందరావు, పమిడిరామయ్య, చంటి, దినేష్ పాల్గొన్నారు. స్థానిక కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలలో పీఎంసీ చైర్మన్ గుజ్జుల శకుంతల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి, ఉపాధ్యాయినులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు తిరుమలశెట్టి వెంకట్రావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గుజ్జుల పోలు, తిరుమలశెట్టి సాంబయ్య, కరాలపాటి వలి, స్థానికులు పాల్గొన్నారు. మాల మహానాడు సోషల్ మీడియా ఇన్‌చార్జి గోదా బాల ఆధ్వర్యంలో కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గేరా ఆదాం, బాలశౌరి, కోపూరి గురవయ్య, గోదా చిన్ని పాల్గొన్నారు.


సత్తెనపల్లిలోని తాలూకా సెంటర్‌లో అన్నదానం చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ


సత్తెనపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు


అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్


కోసూరులో నివాళులు అర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు


అచ్చంపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

రాజ్యాంగంపై దాడిని ఐకమత్యంతో ఎదుర్కోవాలి


రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న గద్దె చలమయ్య

సత్తెనపల్లి: ప్రజాస్వామ్యం, రాజ్యాంగంపై జరుగుతున్న ముప్పేట దాడిని అభ్యుదయ భావ జాలం కలిగిన నాయకులు, మేధావులు ఐకమత్యంతో సమర్థంగా ఎదుర్కోవాలని వివిధ రాజకీయ పార్టీ నాయకులు, న్యాయవాదులు, ప్రజా సంఘ వాదులు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం- ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశం పై న్యాయవాది జొన్నలగడ్డ విజయ్‌కుమార్ అధ్యక్షతన సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురు వ్యక్తులు మాట్లాడారు. దేశంలో ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ, సాంకేతిక రంగాలన్నిటిలో సమానతను సాధించుకోవడమే రాజ్యాంగ లక్ష్యమని తెలిపారు. అయితే కొంతమంది పాలకులు, కార్పొరేట్, మనువాదుల విధానాల వల్ల ఆ లక్ష్యాలకు తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆర్టికల్ 1, 3, 14, 17, 25, 39.. ఇలా అన్నీ హక్కులు కాలరాస్తున్నారని పేర్కొన్నారు. జమిలి ఎన్నికలు, నియోజకవర్గాల డీ లిమిటేషన్‌తో రాజ్యాంగానికి, ప్రజలకు మరింత ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు గద్దె చలమయ్య, న్యాయవాదులు చిలుకా చంద్రశేఖర్, దాసరి జ్ఞానరాజ్ పాల్, సయ్యద్ అబ్దుల్ రహీం, అంకాళ్ల వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, సూరే వీరయ్య, ఎం. ఏడుకొండలు, సీపీఎం పట్టణ, మండల కార్యదర్శులు డి.విమల, పెండ్యాల మహేష్, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి కంబాల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దెల మోహన్, జెట్టి శేఖర్ పాల్గొన్నారు.

వీఆర్ఏల నిరసన


అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించి నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు

సత్తెనపల్లి: వీఆర్ఏలు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, బెత్తెడు జీతంతో బండ చాకిరీ చేయిస్తున్నారని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం మండల అధ్యక్షుడు రవి అన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ అంబేడ్కర్ సాక్షిగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు గడిచినా వీఆర్ఏల సమస్య ఒక్కటీ పరిష్కారం కాలేదని తెలిపారు. పక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు పేస్కేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో పేస్కేల్ అమలు చేయాలని మంత్రులు, అధికారులు చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నా కనికరించడం లేదని తెలిపారు. చదువుకున్న వీఆర్ఏలు ప్రమోషన్ కోసం ఆశగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని, అటెండర్, నైట్ వాచ్‌మన్ ప్రమోషన్లు 70 శాతానికి పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మునాఫ్, సత్తెనపల్లి మండల వీఆర్ఏలు రాజు, దేశపతి, బ్రహ్మయ్య, మురళి పాల్గొన్నారు.

క్లుప్తంగా

వలస కూలీలకు అన్నదానం



పెదకూరపాడు: జనచైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడులోని ఆర్యవైశ్య భోజన హోటల్ నిర్వాహకులు పొట్టి కన్న సహకారంతో సోమవారం వలస కూలీలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ శుభకార్యాల్లో ఆహారం మిగిలితే 8886777767, 9848977677 నంబర్లకు సమాచారమిస్తే టీం ప్రతినిధులు సేకరించి పేదల ఆకలి తీరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, జె. పోతుల ఇమ్మానియేల్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యత



సత్తెనపల్లి: అగ్ని ప్రమాదాల నివారణ అందరి బాధ్యతని అగ్నిమాపక అధికారి ఎం.వి. సుబ్బారావు తెలిపారు. జిల్లా అగ్నిమాపక అధికారి ఎస్ శ్రీధర్ ఆదేశాల మేరకు ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని కార్యాలయంలో విధి నిర్వహణలో ప్రాణాల ర్పించిన అమరవీరులకు నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.వి. సుబ్బారావు మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా వైద్యశాలలు, అపార్ట్‌మెంట్లు, పెట్రోల్ బంకులు, రద్దీగా ఉండే ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ లీడింగ్ ఫైర్ మాన్‌లు ఆలా శ్రీనివాసరావు, ఎస్.కె గౌస్, కేంద్రం సిబ్బంది, ఫైర్ వలంటీర్లు పాల్గొన్నారు.

రచయిత్రి రమాదేవికి నేషనల్ సింహ అవార్డు ప్రదానం



సత్తెనపల్లి: పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయురాలు, రచయిత్రి డాక్టర్ సరికొండ రమాదేవికి నేషనల్ సింహ అవార్డును ప్రదానం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్-2025 హైదరాబాద్ రవీంద్ర భారతి హాల్లో ఆదివారం ఈ కార్యక్రమం నిర్వహించారు. సాహిత్య రంగంలో చేస్తున్న సేవలను గుర్తించి రమాదేవికి అవార్డు ప్రదానం చేసి మెమెంటో, సర్టిఫికెట్ అందించి సత్కరించారు. ఈ సందర్భంగా రమాదేవిని పట్టణంలోని వివిధ సంస్థల అధినేతలు, కార్యదర్శులు, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ బాధ్యులు సోమవారం ప్రత్యేకంగా అభినందించారు.

జంక్ ఫుడ్‌లతో గ్యాస్ సమస్యలు ఎక్కువ



నకరికల్లు: జంక్‌ఫుడ్‌లు, మితిమీరిన ఆహారపు అలవాట్ల వల్ల గ్యాస్ సంబంధిత సమస్యలు అధికమయ్యాయని డాక్టర్ వేమూరి ప్రసన్నకుమార్ తెలిపారు. నరసరావుపేటలోని బసవన్న గ్యాస్ట్రో అండ్ లివర్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో మండలంలోని చల్లగుండ్లలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. సాయిజనని హాస్పిటల్ అధినేత, ప్రముఖ గుండె వైద్యనిపుణులు మేడికొండ పరమేశ్వరరెడ్డి ప్రారంభించారు. పలువురికి బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండడం, పరిమితమైన ఆహారం, సరైన అలవాట్లతో గ్యాస్ సంబంధిత సమస్యలు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సాగి శ్రీనివాసరావు, నాదెండ్ల వీరయ్య, వెంకటరెడ్డి, హనిమిరెడ్డి, దావులూరి హనుమంతరావు, వేమూరి శ్రీనివాసరావు, దావులూరి వీరయ్య, వైద్యశాల పీఆర్వో ఏడుకొండలు పాల్గొన్నారు.

ఎంట్రన్స్ దరఖాస్తుకు నేటితో ముగుస్తున్న గడువు

క్రోసూరు: ఈనెల 30వ తేదీ జరగనున్న పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్షలకు (2025-26) దరఖాస్తు చేసుకొనేందుకు గడువు (ఈనెల 15 వతేదీ) మంగళవారంతో ముగుస్తుందని క్రోసూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్స్‌పాల్ బి.వి. రమాదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి రాసిన, ఉత్తీర్ణులైన విద్యార్థులంతా http//poyoetap.nic.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీలు రూ.100, ఇతరులు రూ.400 చెల్లించాలని, వివరాలకు 9494840838, 944061300 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.